## ఆత్మ సంభంధమైన కట్టడపురాయి నెం: 138

# ప్రేరేపణ

## (Inspiration)

"అక్షరము చంపును గాని ఆత్మ జీవింపచేయును." (2 కొరింథీ 3:6) దానిని గూర్చి, దేవుని యొక్క ప్రవక్త ఏమన్నాడో విందాము వాక్యములోని (బైబిలు), ఏ భాగము మీదైె నేను నా ఆత్మను యుంచి ఆది సత్యమై యున్నదని చెప్పుటకు ఇష్టపడతాను. అది ప్రేరేపించబడిన దేవుని యొక్క వాక్యమై యున్నదని నేను నమ్ముతాను. మరియు దానిలోని ప్రతిమాట ప్రరేపించ బడియున్నదని నేను నమ్ముతాను (2 పేతురు 1:20-21). మరియు నా జీవితములో ఏ సమయములో నైనా, దేవుని యొక్క వాక్యము మీద, ఆయన వాగ్దానముల మీద నేను నిమ్మిక యుంచుటకు ఇష్టపడతాను, కారణము అది సత్యమై యున్నది.

దేవుని యొక్క వాక్యము, ప్రేరేపించబడిన విశ్వాసి యొక్క ఫలభరితమైన నేలలో ఉంచబడినపుడు (మత్తయి 13:23) అది దేవుడు ఏమిచేస్తుందని చెప్పాడో దానినే అది ఖచ్చితముగా ఉత్పత్తి చేస్తుంది. అది దేవుని యొక్క నిత్యమైన వాక్యమై యున్నది. తప్పక ప్రజలను మేల్కొల్పుతుంది, వాక్యము స్వీకరించబడినప్పుడు, ఏదో తప్పక మనకు తేవలసియున్నది. (అ.కా. 2:41) అదే ప్రేరేపణ. మరియు మారు మనస్సుకు బయట, మనిషి ఆస్థితిలోలేడుబీ మొదటి అతడు ప్రేరేపించ బడువరకు, అతడు వాక్యమును స్వీకరించే స్థితిలో లేడు.

పేతురు వైపు చూడండి; అక్కడ అతడన్నాడు...వారన్నారు, మనుష్య కుమారుడెవడని ప్రజలు చెప్పుకొను చున్నారు? " (మత్తయి 16:13-18) కొందరు బాప్తిస్మమిచ్చు యోహాను అన్నారు. కొందరు ఏరియా అన్నారు మరి కొందరు ప్రవక్తయైన యిర్మీయా వన్నారు. ఇతరులు, నీవు రావలసియున్న ప్రవక్తవన్నారు.

కాని యేసు జవాబిస్తూ అన్నాడు, "నేను ఎవరిని మీరు చెప్పుకొనుచున్నారు?" చూడండి. ఎవరో ఆలోచించే దానిపై రక్షణ ఆధారపడలేదు. అదినీ వు ఆయనను గూర్చి ఆలోచించేదై యున్నది. దైవిక స్పష్ఠత విమర్శకులు చెప్పు దానిపై ఆధారపడలేదు, లేక సంఘము చెప్పుదానిపై ఆధార పడలేదు. నీవు దానిని నమ్ముటకు ఎలా ప్రేరేపించ బడతావో, ప్రేరేపించబడిన దేవుని వాక్యములో, నీ విశ్వాసముపై అది

ఆధారపడి యున్నది. అదే ఫలితములను తెస్తుంది. వాక్యము ద్వారా నీ ప్రేరేపణమై యున్నది. నీ దానిని చేయుటకు ఏదికారణమైంది?

ఇప్పుడు, ఈ ప్రియమైన నల్లని బలము నిచ్చిన బైబిలు, నా హృదయ మంతటితో నేను దానిని నమ్ము చున్నాను. అది సత్యము కానట్లైతే, అప్పుడు అది తప్పుయై యున్నది. నేను దానితో చేయునది ఏమియు లేదు. అయితే దానిలో ప్రతిమాట ప్రేరేపించబడి యున్నదని. నేను నమ్ముతాను, మరియు దానిలో ప్రతిమాట, దేవుని యొక్క సొంత మాటయై యున్నది. ఏ దైవిక వాగ్దానములు పట్లయైనా, నీవు సరియైన మానసిక దృక్పథముతో యున్నట్లైతే, అది వాటిని నెరవేరుస్తుందని నేను నమ్ముతాను.

మొత్తము దేవుని యొక్క వాక్యము, ప్రతిముక్క తిన్నగా ఏకముగా ముడివేయ బడినది. అరువది ఆరు గ్రంథములు, అనేక మంది మనుషుల ద్వారా, వందల సంవత్సరముల దూరములో వ్రాయబడింది, మరియు ఒక్కటి, మరొక దానితో విభేదించదు, ఒక్కటి కూడా. విభేదించదు, వాటిలో ప్రతి ఒకటి పరిపూర్ణమైనది. ప్రపంచ మంతటిలోనే ఒక్క ముక్క సాహిత్యము దానివలె వ్రాయబడలేదు.

ప్రభువు యొక్క ప్రార్థనను, రెండు వేల సంవత్సరముల నుండి వారు, మార్పు చేయాలను కొనుచున్నారు. దానిని చక్కగా చేయుటకు ఒకమాట కలపాలని లేక ఒకమాట తీసివేయాలని ప్రయత్నించు చున్నారు. నీవు దానిని అసలు చేయలేవు. ఓ, అది పరిపూర్ణమైనది. అది దేవుని వాక్యమై యున్నది.

బైబిలు, దేవుని యొక్క ప్రేరేపించబడిన వాక్యమై యున్నదని నేను నమ్ముతాను. (2 తిమోతి 3:16-17) దానిలో ప్రతిమాట ప్రేరేపించబడింది. ఇది ప్రేరేపించ బడలేదు, ఇది ప్రేరేపించడింది, అది ప్రేరేపించబడింది. అను మాటను నేను నమ్మను. అది అంతయూ ప్రేరేపించబడినదని నేను నమ్ముతాను. అది మొత్తము రైటు అన్నా కావాలి, లేక మొత్తము తప్పు అన్నా కావాలి. మరియు అదంతా కలగలుపుయైనట్లైతే, అప్పుడు ఏమి చేయాలో మనకు అర్థము కాదు, కాని అది ప్రతిముక్క సత్యమై యున్నది. యెహోవా ఈలాగు సెలివిచ్చుచున్నాడు. అని దేని కొరకు చెప్పబడిందో, దాని కొరకు నా జీవితమును ఇష్టపూర్వకముగా, అర్పణ చేయుటకు, ఏ క్షణములోనైనా నేను సిద్ధముగా యున్నాను.

ఇప్పుడు అది మొత్తము ప్రేరేపించబడైనా యుండాలి లేక ఏదియు ప్రేరేపించబడ కుండానైనా యుండాలి. దానిలో ప్రతిమాట ప్రేరేపించబడి యున్నదని నేను నమ్ముతాను, అది దేవుని చేత వ్రాయబడింది, అది ఎక్కడకు చెందుతుందో, అక్కడ దానిని సరియైన స్థానములో మనము ఉంచినట్లైతే, దానిని దాని స్థానములో మనము ఉంచినట్లైతే, దేవుడు దానిని నెరవేర్చి, మరియు ఆయన వాక్యమును నడిపిస్తాడు.

ఇప్పుడు, నీవు ఒక మొక్క జొన్న గింజను, భూడిదలో గాని లేక రంపపు పొట్టుగాని యుంచలేవు, అది పెరుగదు. అది దానిని చేయదు. అది దానిని తయారు చేయుటకు దానిని సరియైన నేలలో నీవు యుంచవలసియున్నది.

ఇప్పుడు, ఒక మనిషి ప్రేరేపించబడి, మరియు ప్రేరేపించబడిన వాక్యమును చదివినపుడు, రెండు ప్రేరేపణలు కలిసి ఒక ఫలితము నిస్తాయి. నీవు వాక్యమును ఎంత చక్కగా చదివినప్పటికి లెక్కకాదు, నీకై నీవు ప్రేరేపించబడనంతవరకు, అది నీకు ఎన్నడూ ఏ మేలును చేయదు. ఎ అది దానితో ప్రేరేపణను తీసుకొంటుంది... వాక్యము ఇది వరకే ప్రేరేపించబడియున్నది.

కాబట్టి ఈ రోజున మనకు అవసరమైనదేమనగా, మనపై ప్రేరేపణ, దేవుడు మనలను తడిచిపెట్టు క్రొత్త ప్రేరేపణ, ఆయన శక్తిని మనపై ఊదుట, మరియు ఆయనే తనకుతాను, మనలను ప్రేరేపించి, వాక్యమునకు బ్రతికించవలసి యున్నది. అప్పుడు వాక్యము ప్రేపేపణ ఆత్మలోనికి తేబడుతుంది, కారణము రెండు ఒక్కటిగా వచ్చియున్నవి. మనస్వభావము లోక కార్యముల నుండి, పరిశుద్ధాత్మ యొక్క స్వభావముననకు మార్పు చెందినపుడు, దేవుడు తన స్థానమును తీసుకొంటాడు, మరియు ఆయన మనపై నిలిచియుంటాడు. ప్రేరేపించబడిన విశ్వాసులు, ప్రేరేపించ బడిన వాక్యమును తీసుకొన్నప్పుడు, ఆ రెండు ఏకమై ఫలితములను తెస్తాయి. అది వాక్యమును జీవములోనికి తెస్తుంది. నీ హృదయములోని ప్రేరేపణ, వాక్యమును జీవించునట్లు చేస్తుంది. ఆమెన్. ఓ, నేను దానిని ప్రేమిస్తాను. ఈ మధ్యనేనేను ఒక వ్యక్తితో మాట్లాడుచుంటిని. అతడు నాతో చర్చించుటకు ప్రయత్నము చేస్తూ చెపుతున్నాడు, "దేవుడు ఆరు దినములలో భూమ్యకాశములను సృజించాడని చెప్పటకు నీవు సిగ్గుపడుట లేదా?"

నేనన్నాను. "బైబిలు చెప్పింది అదియే", అతడన్నాడు, "సరే, ప్రపంచము సృజించబడి కోట్ల సంవత్సరములై యున్నదని, ఋజువును కలిగి యున్నాము, మరియు దానిని ఋజువు చేస్తాము."

నేనన్నాను. "అది దానితో చేయునది ఏదియు లేదు. ఆదికాండము 1:1లో అది చెప్పింది." ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. ఎంతకాలము తె॥తః॥ దారుడు చూడండి? అది అంతే, ఇప్పుడు, ప్రపంచము నిరాకారముగాను శూన్యముగాను యుండెను." నేనన్నాను, ప్రతి విత్తనము తిన్నగా, ఏదో నాగరికత నుండి లేక దేనినుండో, అక్కడ యుంచబడి యున్నది. నీరు పైకి ఎత్తబడి, దానిని వెలుగు తాకిన వెంటనే, చెట్టు మరియు సమస్తము పైకి వచ్చినది."

అదే కార్యము మనీతో కూడా యున్నది; అది ఒక మాధిరియై యున్నది. పొగమంచు అంతయూ దూరముగా కదిలిపోయినపుడు, ఇంకను జీవపు అంకురమును కలిగి అక్కడు పడియున్న నిజమైన విత్తనము నకు, సత్యము బయలు పర్చబడినాము, మరియు సువార్త యొక్క వెలుగు, ఒక నిజమైన ఋజువు ద్వారా దానిని తాకినపుడు, అది జీవిస్తుంది; అది దానిలో జీవమును కలిగియున్నది...దానికి బయట అది జీవించలేదు. దానిలో అది అక్కడ జీవమును కలిగి లేదు.

వారి యొక్క పేర్లు జగత్తు పునాదినుండే గొర్రెపిల్ల యొక్క జీవగ్రంథములో వ్రాయబడి యున్నవి. వారు నిశ్చయముగా ముందుకువస్తారు. అకారణమును బట్టియే, ఆ చివరి విత్తనము వచ్చు వరకు, యేసు తిన్నగా తన మధ్యవర్తిత్వపు పనిమీద అక్కడే కనిపెట్టును, ఎప్పుడు దానిని తాకవలెనో ఖచ్చితముగా ఆయనకు తెలియును.

ఇప్పుడు, విశ్వాసమును మనము కోల్పోయినట్లైతే, మన మహిమను మనము పోగొట్టు కొంటాము. ఇప్పుడు, మనము విశ్వాసము నుండి దూరముగా వెళ్ళిపోయినట్లైతే, అప్పుడు తెలివిగల పరిధిలోని సంఘమును మనము తీసుకొంటాము. అనేకసార్లు, ప్రజల మధ్య నమ్మబడినది ఏమనగా, అది ఒక పెద్ద సంఘమయ్యున్న కారణమున వారు గొప్ప సంఘములు, గొప్ప గోపురములు, మరియు చక్కగా దువ్వుకొని, మంచిగా గొప్పగా బట్టలు ధరించి యున్న ప్రజలను బట్టి, వారికి ఎన్నో నిధులు యుండుటను బట్టి, అలాటి వాటిని వారు కలిగియున్న కారమణమును

బట్టి, మనము అనేక సార్లు, అది తప్పక ప్రేరేపించబడి యున్న సంఘమై యున్నదని మనము తలస్తాము. లేక సువార్త పొలములో గొప్ప జనసమూహములు కలిగియున్న వివిధమైన సేవకులను గూర్చి మనము తరచుగా ఎత్తి చూపుతాము, కొన్నిసార్లు మనము, ప్రేరేపణకు అవే సూచనలై యున్నవని తలస్తాము. కాని అది మొత్తమునకు సత్యము కాదు. అది మానవ ప్రేరేపణయై యున్నది.

కాని నిజమైన ప్రేరేపణ దేవుని చిత్తము చేయుట ద్వారా వస్తుంది, అది ఒక్కరైనా, ఒక గుప్పెడు మనుషులైనా, అది ఒక పెద్ద సంఘమైనా లేక చిన్న సంఘమైనా, అది లెక్క కాదు. అతడు గొప్ప వాక్చాతుర్యముగల భోధకుడైనా, లేక కనీసము అ ఆలు రాని మనిషియైనా అది లెక్క కాదు. అది అతడు తెచ్చే వర్తమానముపై ఆధారపడి యున్నది, అది దేవుని వాక్యము ద్వారా ప్రేరేపించబడినదా లేక తెలివితో కూడిన మానవ ఆలోచనల ప్రేరణతో వచ్చినదా. అనే దానిపై అది ఆధార పడి యున్నది.

ఒక వాగ్దాదిగల భోధకుని బట్టి కొందరు ప్రజలు ప్రేరేపించబడగలరు. అది దానిని సరిగా చెయ్యదు. కొన్నిసార్లు వారు ప్రేరేపించబడతారు, ఎందుకంటే ఆమనిషి ఎంతో తర్ఫీదు పొందాడు, చివరకు అతడు తన అంశమును ముందుంచుతాడు అది దేవునిదై యున్నదని "దాని భావము కాదు. చూడండి? పరిశుద్ధాత్మద్వారా ఇవ్వబడిన, దేవుని శాశ్వితమైన, నిత్యమైన ధనమైన వాక్యము ద్వారానే మనము ప్రేరేపణను స్వీకరించగలము. విశ్వాసము ద్వారా మనము దానిని స్వీకరిస్తాము.

ఇప్పుడు, ఈ గొప్ప మనిషిని మనము చూద్దాము, మరియు గుర్తుంచుకొనండి, తనదినమున చదువుటకు యోబుకు బైబిలు లేదు. లేదు, అతడు కేవలము ప్రేరేపణ ద్వారా వెళ్ళాడు. ఎవరికైతే ప్రభువు యొక్క వాక్యము వస్తుందో, అతడు ఆ ప్రవక్తయై యున్నాడు. అతడు ప్రేరేపణ మాత్రమే పొందవలసినవాడై యున్నాడు, ఎందు కంటె అతడు దేవుని యొక్క ప్రవక్తయై యున్నాడని, అతని స్థానమును ఎరిగియున్నాడు. ఇప్పుడు, సంభవించవలసినది ఒక్కటి మాత్రమే ప్రేరేపణ అతనిని తాకవలసి యున్నది. మరియు అప్పుడు ఏమి సంభవిస్తుందో అతడు ఎరిగి యున్నాడు, ఎందుకంటె అది ప్రేరేపణ ద్వారాయై యున్నది.

అదే సంఘమై యున్నది, అది కేవలము క్రమములో యున్నట్లైతే, (క్రమములో ఉంచబడినట్లైతే) అది పనిచేయు విధానములను కలిగియున్నది; దానికి అప్పుడు శక్తి సంపద మాత్రమే కావలసి యున్నది. ఈ రాత్రి మెకానిక్స్ సిద్ధముగా యున్నట్లైతే మెకానిక్స్ అనగా, యంత్రగతి శాస్త్రము, మన హృదయములు తిన్నగా చేసినట్లైతే, మనము చేయగలుగు కార్యములు, ప్రతి మాటను వెంబడించి, బాప్తిస్మములో ఆయనను వెంబడించి, ఆయన మనలను చేయమన్న ప్రతి క్రమమును వెంబడించినట్లైతే, ప్రతి మెకానికును సిద్ధము చేసినట్లైతే, మరియు అక్కడ నిలబడినట్లైతే; అప్పుడు మనము డైనమిక్స్ అనగా బలముగా ప్రేరేపించు పధార్ధము) మన పైవిడవబడుటకు సిద్ధముగా యుంటాము, మరియు దేవుడు మాత్రమే దానిని చేయగలడు; ఆ విశ్వాసమును నీ హృదయములో విడువలసి యున్నది, అది చెపుతుంది, ఇప్పుడు నేను “స్వస్థపడ్డాను”. అప్పుడు పరిస్థితులు ఎలాయున్నా అది ఏభేధమును చెయ్యదు, నీవు ఎలాగైనా స్వస్థ పడియున్నావు; ఏలయనగా అది విశ్వాసమైయున్నది, విశ్వాసము ద్వారా నీవు రక్షించబడి యున్నావు.

ఇప్పుడు, అది నీకు బయలుపర్చబడినపుడు, అది నీకై నీవుగా దేవుని యొక్క వాగ్దానమును పొందియున్నావు... ప్రేరేపణ. మీకు క్రైస్తవులై యున్నందున, అది నిన్ను తాకింది, కనీసము నీకు ప్రార్థన వరుస అవసరము లేదు. మెకానిక్స్ అన్నీ సిద్ధమైనపుడు, నీకు కావలసినది తెరువబడిన హృదయము మాత్రమే, ప్రేరేపణను లోనికి పడనియ్యండి. అప్పుడు నీమనస్సును ఏదియూ మార్చలేదు, నీవు దానిని పొంది యున్నావు. దానికి బయట, అది నీకు ఏమంచియు చేయదు. ఇప్పుడు గమనిచండి, యోబుకు ఒక ప్రేరేపణ కాలువ అవసరమైయుండెను. ఆయన దానిని తెరిచి యుంచెను. ప్రేరేపణ ద్వారా అతడు దేవునితో సంభాషణచేయు కాలువను కలిగి యుండెను. అతడు తన్నుతాను బయటకు నెట్టి వేసికొని, దేవుని వాక్యమును లోనికి కదుల నిచ్చు మార్గమును కలిగియుండెను (యోబు 38:1-7) గమనించండి, ప్రజలు అతని కొరకు ఎదురు చూస్తూ సంప్రదించుటకు, తూర్పు నుండి మరియు పడమర నుండి ఎలా వచ్చే వారో కారణము యోబు చెప్పినది సత్యమై యున్నదని వారు ఎరిగి యుండిరి. ఆ మనిషి సత్యము చెప్పి యున్నాడని వారు ఎరిగియుండిరి. ఏలయనగా అతడు ఏమి ప్రవచించాడో అది సంభవించి యున్నది. కాబట్టి ప్రజలు తూర్పు నుండి మరియు పడమరనుండి వచ్చేవారు.

ఇప్పుడు, కొన్నిసార్లు ఈ గొప్ప విశ్వాసపునాదులు, తిన్నగా సంక్షోభ సమయంలోనే వస్తాయి. అది సాధారణముగా సంక్షోభమే మనలను దీనిలోనికి నెట్టుతుంది. అది సంక్షోభమే యోబును దానిలోనికి నెట్టియున్నది, అతడు తన జీవితము యొక్క ముగింపు నొద్ద యున్నాడు. అతని పిల్లలు చనిపోయారు, అతని ఒంటెలు, ఆయన వస్తువులన్నీ వెళ్ళిపోయినవి మరియు నాశనము చేయబడ్డాయి. (యోబు 1 అ॥) అతని సొంత జీవితము, శిరస్సునుండి పాదముల వరకు కురుపులు వచ్చినవి. అది సంక్షోభములోనే అతడు తన్నుతాను ముందుకు నెట్టుకొన్నాడు, అక్కడే అతనిని ప్రేరేపణ తాకియున్నది.

ఓ స్త్రీ, పురుషులారా, ఈ రాత్రి ప్రభువు యొక్క రాకడకు మనముఎంత సమీపముగా యున్నామో, మనము చుట్టూ చూడగలిగినట్లైతే మంచిది. పరిశుద్ధాత్మ బాప్తిస్మమును విడిచిపెట్టిన మీరు, బహుశ ఏదో ఉద్రేకము పై అనుకొని యున్నారు. లేక ఏదో మీరు జరిగించినది, సాతాను దానిని అనుకరించగలడు, మరియు దేవుని యొక్క వాగ్దానములన్నిటి గుండా, లోనికి వెళ్ళే నిజమైన ఆత్మను మీరు కలిగి యుండలేరు. ఒక మనిషి తాను పరిశుద్ధాత్మను కలిగియున్నానని చెప్పుకొనుచూ, బైబిలులోని ఒక్కమాట, అది సరికాదని ఎలా నిరాకరించగలడు? నీవు దానిని చేయలేవు. నీవు ఎంత భక్తిగా యున్నప్పటికి లెక్కకాదు, నీవు ఎన్ని సంఘములకు చెంది యున్నప్పటికి లెక్కకాదు, నీ పేరు ఎన్ని పుస్తకముల మీద యున్నాను.

లెక్కకాదు ఆ నిజమైన పరిశుద్ధాత్మ నీలో లేనట్లైతే అదే ప్రత్యక్ష పర్చబడిన వాక్యము, అప్పుడు నీవు వర్తమానమును మరియు ఆ ఘడియను చూస్తావు, ఎందుకంటే అది చేసియున్నది పరిశుద్ధాత్ముడే అయితే ఏదో వెలుగు అక్కడ ఆగిపోయింది. ప్రేరేపణ నిన్ను తాకింది. నీవు ఎ నేల మీద నీళ్ళు క్రుమ్మరిస్తున్నట్లైతే, నేలమీద నీటిని పోస్తూ నేలమీద నీటిని పోస్తుయున్నను, అక్కడ దానిని తాకుటకు ఏ విత్తనము లేక పోయినట్లైతే, ఎలా అది దేనినైనా అక్కడ మొలిపిస్తుంది? అదే. దానిని ఎన్నుకొనబడిన వారు మాత్రమే చూస్తారు. (1 థెస్స 1:4-6 ఎఫెసీ 1:3-4).

దేవుని చేత ఎన్నుకొనబడినవారు, నోవహు కాలములో దానిని చూసియున్నారు. మోషే కాలములో చూసియున్నారు, యేసు కాలములో దానిని చూసి యున్నారు.

అపొస్తలుల కాలములో దానిని చూసియున్నారు, లూథర్ కాలములో దానిని చూసియున్నారు, వెస్లీ కాలములో దానిని చూసియున్నారు, కారణ మేమనగా ఈ ప్రేరణ క్రుమ్మరించ బడినపుడు, అది భూమి మీదయున్న విత్తనమైయున్నది. ఇప్పుడు, ప్రేరేపణ, వధువును ఏకముగా ప్రోగుచేయుటకు కుమ్మరించబడినపుడు, అది ఎన్నుకొనబడిన వారు మాత్రమే చూస్తారు. యేసు అన్నాడు." తండ్రీ, నీవుజ్ఞానులకును, వివేకులకును, ఈ సంగతులను మరుగుచేసి పసిబాలురకు బయలు పరిచినావని నినున స్తుతించుచున్నాను..... (మత్తయి 11:25-27) ఇప్పుడు, ప్రేరేపణ దానిని తాకవలసియున్నది.

ఇప్పుడు, ప్రేరేపణ అతనిని తాకినపుడు, అది దానిని చేసింది. అప్పుడు అతడు దానిని కలిగియుండెను. ఇప్పుడు, మనము కనుగొనేదేమంటే, ఈ సంక్షోభపు వత్తిడి వచ్చినపుడు, నెట్టుకొని వెళ్ళుట తిన్నగా ముందుకు వెళుతుంది. మరియు మీరు చుట్టూ చూసినపుడు, ఈ దినమున మనము జీవించుచున్న పరిస్థితులను చూస్తాము. మనము అధునాతన సొదొమ మరియు గొమొఱ్ఱలో జీవించుటవేదా?

మనము లూథర్ యుగములో జీవించుటలేదు, వెస్లీయుగములో పెంతికొస్త యుగములో జీవించుటలేదు. పెంటికొస్తు యుగము, సంఘమునకు వరములు తిరిగి వచ్చు పునరుద్ధరణ మాత్రమే, కాని మనము సాయంకాలపు సమయములో జీవించుచున్నాము: వధువు బయటకు పిలువబడు సమయములో మనము జీవించుచున్నాము.

ప్రేరేపణ, నీవు రోగిగా యున్నప్పుడు, అది ఆ మార్గములోనే నిన్ను తాకుతుంది, నీవు పీడించబడు చున్నప్పుడు, ఆ మార్గములోనే అది నిన్ను తాకుతుంది. ఏదో నీకు బయలు పర్చబడింది, అది బయలు పర్చబడిందని నీవు చూస్తావు. "నేను స్వస్థపడియున్నానని", నీవు పైకి మాట్లాడుతావు. అప్పుడు నీవు ఏమిచేయాలో దేవుడు మాట్లాడుతాడు." పైకి లేచి నడుచుట "ప్రారంభించు" ఆమెన్. అప్పుడు అది అంతయూ సమాప్తమైనది. ఆ మార్గములో నీవు చేసినపుడు, ఆ మార్గములో దేవుడు దానిని చేస్తాడు, అప్పుడు నీ ద్వారా దేవుడు తన్నుతాను బయలుఎ పర్చుకొనుటను నీవు చూస్తావు.

అదే కార్యము మార్కు 11:23, "నీవు ఈ కొండను చూసి నీవు ఎత్తుబడి సముద్రములో పడవేయ బడుమని చెప్పి, తన మనస్సులో సందేహంపక తాను చెప్పినది జరుగునని నమ్మిన యెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను." అయితే నీవు నీమనస్సులో సందేహపడుచు దానిని చెప్పలేవు, దానిని చెప్పుటకు నీవు ప్రేరేపించబడవలసి యున్నావు. ఆమెన్..

ఇప్పుడు, నీ రోగము కొరకు యేసుక్రీస్తు చనిపోయాడని, నీవు ప్రేరేపణను పొందినపుడు, ఆ ఘడియలోనే నీ స్వస్థత నీకు వచ్చియున్నది. అది నిజము. నీవు పరలోకము నుండి పొందినపుడు, యేసు నీ పాపముల కొరకు చనిపోయాడని, మరియు నీవు దానిని అంగీకరించినప్పుడు, అప్పుడు నీకు ఏ ప్రార్థన అవసరము లేదు. నీవు ఇదివరకే దానిని అంగీకరించావు. అది పరిష్కరించబడింది.

'ఇప్పుడు, మనము వాక్యమును భోధించగలము, వాక్యమును వివరించగలము, కానినీవు వాక్యమును స్వీకరించవలసి యున్నది. ఓ హల్లెలూయ, అదే దానిని మండిస్తుంది, సోదరుడా, నీవు దానిని స్వీకరించినపుడు, ప్రత్యక్షత అదిగో అదృశ్యమైన ప్రపంచమునుండి ఏరో జారి దొర్లుకొంటూ, మరయుక్తమైన కాలువగుండా నీ ఆత్మలోనికి వస్తుంది, అది చెపుతుంది, "ఇప్పుడు నేను దానిని చూస్తాను." నీకన్నులు తేటపర్చ బడ్డాయి, క్రిందికి వాలిపోయిన నీ పెదవులు, తిన్నగా చేయబడి నవ్వుతాయి. నీశరీరములోని ప్రతి కండరము ఆనందిస్తుంది. ఏదో సంభవించ బోవుచున్నది. ఎదో.....అప్పుడు నీవు ప్రార్థనా మరుసలో యుండనవసరము లేదు. నీవు దానిని అప్పుడు కలిగియున్నావు.

కాని ఇంకనూ, దేవుని వాక్యమును గూర్చి ఒక్కటియున్నది, అది ఎన్నడూ ముసలది కాదు, ఏలయనగా అది దేవుడై యున్నాడు. అది ఎన్నడూ ముసలది కాదు. ప్రతి తరుముగుండా, ఇప్పటికి దరిదాపుగా, ఇరవై ఎనిమిదివందల సంవత్సరముల నుండి, లేక ఇంకా ఎక్కువ, ఈ దేవుని వాక్యము మనుషులచేత యాజకుల చేత మరియు అనేకుల చేత చదవబడినది. మరియు అది ఎన్నడూ ముసలది కాదు. నాకై నేనుగా ముప్పది ఐదు సంవత్సరములనుండి చదువు చున్నాను. నేను దానిని చదివిన ప్రతిసారి, నేను మొదటిసారి చదివినదాని కంటే, ఏదో క్రొత్త

దానిని నేను కనుగొంటాను. ఏలయనగా అది ప్రేరేపించబడియున్నది. అది అక్షర రూపములో యున్న దేవుడే చూడండి, అవి దేవుని గుణలక్షణములు, ముందుకు మాట్లాడుచు, పేపరు మీద ఉంచబడింది.

చూడు, అలాగైతే నీవు తప్పక గ్రహించాలి. స్నేహితుడా, నీవు ఏ స్థితిలో యున్నప్పటికీ "ఆ కారణమును బట్టియే ఈ టేపు నేనన్నాను. అది సంఘమునకు మాత్రమే (చూడండి?), సంఘమునకు మాత్రమే", నీవు చీకటిలో నుండి వెలుగులోనికి పిలువబడి యున్నట్లైతే, మరణములో నుండి జీవములోనికి, నామకార్ధమైన, క్రీస్తును గూర్చి జ్ఞాన యుక్తమైన నీ ఆలోచన నుండి తిరిగి జన్మించిన అనుభవానికి పిలువబడి యున్నట్లైతే, మరియు నీజీవితాన్ని గమనించుము, అదిలోక కార్యములను ప్రక్కన పెడుతుంది, దానిని లెక్క చేయకుండా, నీవు క్రీస్తు కొరకు నిలబడతావుబీ అప్పుడు ఏదో సంభవించింది. చూడు? యాకోబువలె, అక్కడ ఎదో నీలో యుండి, ఆకలి గొనుచూ మరియు కదులు చున్నది. చూడు, నీవు ప్రభువుతో పెనుగులాడి యున్నావు. దాని తరువాత నీవు భిన్నముగా నడుస్తావు. నీలో ఏదో భిన్నముగా యున్నది, నీవు మార్పు చెంది యున్నావు, ఇప్పుడు, అది....అది సంభవించక ముందే, అది నీకు ప్రేరేపించ బడవలసి యున్నది. నేను లెక్క చెయ్యును, నేను దానిని నిలబడి, నా తలవెంట్రుకలు రాలిపోవు వరకు నాభుజములు వంగిపోవు వరకు, తొంబై యేళ్ళ వరకు, నీవు ప్రతిరోజు దానిని నానుండి వింటావు, దేవుడు నీకు దానిని బ్రతికించు వరకు, నీవు ఇంకను అదే రూపములో యున్నావు.

రెండు రోజులుగా నేను దాని మీద చదివి, ప్రార్ధించుచున్నావు. చూడండి? నేనున్నాను. ప్రభువా, నేను తప్పక దానిని సంఘమునకు చెప్పాలా?

ఏదో చెప్పింది, దానిని చెయు, ఆ ఘడియ సమీపమ్మై యున్నది. దానిని చెప్పు", అతి త్వరలో ఆయననన్ను దూరముగా లాగివేయు చున్నాడని నేను భావిస్తాను, కాబట్టి మీరు దానిని తెలుసుకోవాలని నేను కోరుచున్నాను.

Reference:

"Attitude And Who Is God?" (50-0815), par. E-25

"Hear Ye Him" (56-0930), par. E-14-17

"Jesus Arose" (56-0405), par. E-34

"Mark Of The Beast", par. 15 "Jesus Christ The Same" (55-0116E), par. E-18

"Fourth Seal", Seal's Book pg. 292 "By Faith Moses", par. E-17

"I Have Heard But Now | See", par. 80-89, 101-106, 123, 128

"Gods Provided Way Of Healing", par. 29 "God's Power To Transform", par. 33

"Hear Recognize Act On Word", par. 154-155

Spiritual Building Stone No. 135 (Updated 2016) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg, Germany, www.biblebelievers.de,

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it

(Bro. Branham in "Conduct-Order-Doctrine".pg.724).

Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via) G.Konduru,

Krishna Dist, A.P.,Pin - 521 230. Cell: 7337055758